# <u>పత్రికా ప్రకటన</u>

తేది.11.11.2017.

## మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడే పాత నేరస్తుడు అరెస్ట్

***అతని వద్ద నుండి సుమారు రూ. 1 లక్షల 9 వేలు విలువైన 5-మోటారు సైకిళ్ళ స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 11.11.2017న విజయవాడ సి.సి.యస్ పోలీసులకు అందిన సమాచారం మేరకు కృష్ణాజిల్లా ఎ.కొండూరుకు చెందిన కొప్పుల వెంకటేసశ్వర రావు అలియాస్ కాటుకా అలియాస్ నల్లోడు (25) పాత నేరస్తుడిని విజయవాడ ఆటోనగర్ 100 ఫీట్ రోడ్డు మురళీనగర్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోనికి తీసుకొని విచారించడం జరిగింది..

ఈ క్రమంలో పై నిందితుడు గుంటూరు, కృష్ణాజిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ పరిధిలో బైకు దొంగతనం నేరాలకు పాల్పడి జైలుకు వెళ్ళి బైలుపై బయటకు వచ్చి తన పాత ప్రవృత్తిని మానక మరలా విజయవాడ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం-5 బైకు దొంగతనం నేరాలకు పాల్పడినాడు. నిందితుడు విజయవాడలో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ళను మారుతాళాలు ఉపయోగించడం ద్వారా దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

విచారణలో నిందితుడు ది. 23.12.2016వ తేది మధ్యహానం సమయంలో ఒన్‌టౌన్ శివాలయం వీధి, సోభనాద్రిలైనులో ఇంటి ముందు పార్కచేసిన స్ప్లెండర్ బైకును దొంగిలించాడు, ది. 03.02.2017వ తేది 11.00 గంటల సమయంలో పటమట, పంటకాలవరోడ్డు, ఆటోనగర్ నందు గల యుంగ్ బాయిస్ సెలోన్ షాపు ఎదురుగా పార్క్‌చేసిన యమహా బైకును దొంగలించాడు, ది19.08.2017వ తేది రాత్రి సమయంలో పటమట పరిధిలో తిరుగుతూ రామవరప్పాడు, అంకితా అపార్ట్‌మెంట్‌రోడ్డు, సీతా కృష్ణా నిలయం ఇంటి ముందు పార్క్‌చేసిన బజాజ్ ఎవేంజర్ బైకును దొంగలించాడు, ది. 16.09.2017వ తేది రాత్రిసమయంలో అజిత్‌సింగ్ నగర్ పరిధిలో తిరుగుతూ దేవీనగర్ మొదటి లైనులో ఒక ఇంటి ముందు పార్కచేసిన ప్యాషన్‌ప్లస్ బైక్‌ను దొంగలించాడు, ది. 16.08.2017వ తేది మధ్యహానం సుమారు 12.00 గంటల సమయంలో భవానీపురం పరిధి, విధ్యాదరపురం, రామ మందిరం ఈస్ట్‌వారి వీధిలో ఇంటిముందు పార్క్ చేసిన యునికారన్ బైకును దొంగిలించినట్లు వెల్లడి అయినది.

ఈ నేపథ్యంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేర్తులపైన మరియు అనుమానితులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో సిసిఎస్ పోలీస్‌వారికి రాబడిన సమాచారం మేరకు ఆటోనగర్ 100 ఫీర్ రోడ్డు, మురళీనగర్‌లో అనుమానంగా తిరుతున్న కొప్పుల వెంకటేసశ్వర రావు (25)ను అరెస్టుచేసి అతను దొంగిలించిన మోటారు బైకులను రామవరప్పాడు బ్లైఓవర్ క్రింద పొదలలో దాచిన వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --